


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 10 జనవరి 2025 6 పేజీలు

### వాహనదారులు విధిగా
# హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి
## - అవగాహన ర్యాలీలో జిల్లా జడ్జి, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను




విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధ నలు పాటించకపోవడం వల్ల ప్రతీ యేటా దేశంలో 1.5 లక్షల వరకు ప్రమాద ఘట నలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, (మిగతా 2లో)

### పసుపు రైతును ఆదుకునేందుకు
# రాజకీయాలకు అతీతంగా కృషి జరగాలి
## - వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ, పవిత్రమైన పసుపు పంటను సాగు చేస్తున్న రైతాంగం ఇబ్బందులను పరిష్కరించి వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. చైర్మన్ కోదండరెడ్డి నేతృత్వంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కె.వి.నరసింహారెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఎం.భవాని తదితరులతో కూడిన బృందం గురువారం నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు చేస్తున్న ఆర్మూర్ డివిజన్ లోని ఆయా ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న పరిస్థితులను పరిశీలించారు. పసుపు రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కొండా లక్ష్మణ్ బాపూజీ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాజిరెడ్డి తదితరులతో కలిసి పసుపు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, ట్రేడర్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, శాత్రవేత్తలు, స్పైసెస్ బోర్డు అధికారులు తదితర వర్గాల వారితో అవగాహన సదస్సు నిర్వహించారు. సుగంధ ద్రవ్యాల బోర్డు ఆధ్వర్యంలో జిల్లాలో నెలకొల్పిన స్పైసెస్ బోర్డు ద్వారా పసుపు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు గురించి సంబంధిత అధికారులు వివరించగా, ఆ సమాచారాన్ని (మిగతా 2లో)




# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
## - మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ
## - జిల్లా కలెక్టర్‌తో భేటీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. గురువారం ఆయన నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు – భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని చైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నందున, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపాలన్నారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్కొండ మండలం జలాల్పూర్, వేల్పూరు లలో ముస్లిం స్మశాన వాటిక స్థలాలు ఆక్రమణకు గురైనట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, కమ్మర్పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి నిబంధనల (మిగతా 2లో)

### కలకలం రేపిన నవ జాత
# శిశువు మృతదేహం

**సూర్య రెంజల్**



నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో నవజాత శిశువు మృతదేహం కలకలం రేపిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానికుల సమాచారం మేరకు గురువారం ఉదయం గుర్తుతెలియని నవజాత శిశువునీ కుక్కలు పిక్కు తిన్న సంఘటన చూసి స్థానికులు కలవరపడ్డారు. బోర్గంలోని ఎస్సీ కాలనీలో ఇక్కడి నుండి కుక్కలు తీసుకువచ్చి నవజాత శిశువు పీకుతుంటుండగా గమనించిన వారు తరిమి వేయడంతో విడిచి వెళ్లేడం జరిగిందని స్థానికులు తెలిపారు. సంఘటనను స్థానిక పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, స్థలానికి ఎస్ఐ సాయన్న చేరుకొని నవజాత (మిగతా 2లో)

### క్యూఆర్ కోడ్ ద్వారా
# ఫిర్యాదుదారుల ఫీడ్ బ్యాక్ సేకరణ
## - జిల్లా ఎస్పీ సింధు శర్మ

**సూర్య కామారెడ్డి క్రైమ్**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్ సేవలపై జిల్లా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా.. జితేందర్ గురువారం రోజున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్ వాల్ పోస్టర్‌ను (మిగతా 2లో)

# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

**(మొదటి పేజి తరువాయి)**

చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, పలువురికి మాణిక్ బండార్ పాఠశాల సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా హెల్మెట్ లు అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందిస్తూ ముఖ్య అతిథులచే పుష్పగుచ్చాలు బహూకరించారు. అదేవిధంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రాణాంతకంగా పరిణమిస్తున్న చైనా మాంజాను వినియోగించ కూడదని, దీనిని నిషేధించడం జరిగిందని తెలిపారు. చైనా మాంజా నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ముద్రించిన గోడ ప్రతులను జిల్లా జడ్జి, కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.గోపికృష్ణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, పి.శ్రీనివాస్ రావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమినర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతును ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి జరగాలి

**(మొదటి పేజి తరువాయి)**

క్షేత్రస్తాయిలోని ప్రతి పసుపు రైతుకు తెలిసేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చైర్మన్ కోదండరెడ్డి సూచించారు. కాగా, ఒకే రకమైన నాణ్యత కలిగిన పసుపు పంటకు స్థానికంగా తక్కువ ధర చెల్లిస్తుండగా, పక్కనే ఉన్న మహారాష్ట్రలో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని సదస్సులో పాల్గొన్న పసుపు రైతులు చైర్మన్ దృష్టికి తెచ్చారు. స్థానికంగా కూడా కర్క్యుమిన్ ఆధారిత పసుపు మార్కెట్ ను అందుబాటులోకి తేవాలని, అధిక దిగుబడిని అందించే నాణ్యమైన వంగడాలను అందించాలని, పసుపును ఉడికించేందుకు ఎలక్ట్రిక్ బాయిలర్లు, పాలిషింగ్ యంత్రాలను రాయితీపై అందించాలని, మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థ లేకుండా చేయాలని, పసుపు పంటకు ధర నిలకడగా ఉండేలా చూడాలని రైతులు కమిషన్ ను కోరారు. కూలీల కొరత నెలకొని పెట్టుబడి ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను వ్యవసాయంతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు సైతం సదస్సులో పాల్గొని పసుపు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ, పసుపు రైతులు ప్రస్తావించిన అంశాలను, క్షేత్రస్థాయి పర్యటనలో తాము పరిశీలించిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర రైతాంగానికి న్యాయం జరగాలని, సాగు రంగం లాభాల బాటలో పురోగామించాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి సమస్యల అధ్యయనం కోసం కమిటీని నియమించి, కొత్త రెవెన్యూ చట్టం అమలులోకి తెస్తున్నారని గుర్తు చేశారు. పసుపు సాగులో ప్రముఖ పాత్రను పోషించే నిజామాబాద్ జిల్లా రైతులు పంట సాగులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శుభకార్యాలలో, ఔషధాలలో, సౌందర్య సాధనాలలో వినియోగించే పవిత్రమైన పసుపు పంటను సాగు చేసే అన్నదాత ఇక్కట్లకు లోనవుతుండడం విచారకమన్నారు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంతైనా ఉందన్నారు. రైతులు కూలీల కొరతను అధిగమించేలా వారికి సరైన ప్రత్యామ్నాయాలు చూపేందుకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా ఆధునిక యంత్రీకరణ విధానాలను రైతుకు చేరువ చేయాలని సూచించారు. ఒకే రకమైన నాణ్యత కలిగిన పసుపు పంటకు పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఎక్కువ ధర, స్థానికంగా తక్కువ ధర లభిస్తోంది అంటే ఎక్కడో లోపం ఉన్నట్టు తెలుస్తోందని, అలాంటి వాటిని సరిచేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. మార్కెట్ యర్డులలో దళారి వ్యవస్థ లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో పసుపు రైతులు పాల్గొన్నారు. అంతకుముందు సదస్సులో పాల్గొనేందుకు కలెక్టరేట్ కు చేరుకున్న వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో శిశువు జన్మించిన కాసేపటికే మృతి చెందిన ఘటన

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శిశువు జన్మించిన కాసేపటికి మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండల కేంద్రానికి చెందిన భవానికి బాన్సువాడ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాయిలుతో గతంలో వివాహమైంది. భవానికి బుధవారం మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో జిల్లా ఆస్పత్రికి ప్రసవం కోసం తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించారు. కుటుంబ సభ్యులు ఆపరేషన్ చేయాలని వేడుకున్నా వినిపించుకోలేదు. నొప్పులు ఎక్కువ కావడంతో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు ఆపరేషన్ చేయగా ఆడపిల్ల జన్మించింది. మొదటి కాన్పులో మహాలక్ష్మి పుట్టిందని సంతోషించే లోపే శిశువు మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు వైద్యులతో వాగ్వాదానికి దిగారు. తాము చెప్పినట్టుగా బుధవారమే ఆపరేషన్ చేసి ఉంటే బిడ్డ బతికేదని, వైద్యుల నిర్లక్ష్యంతో బిడ్డను చంపేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముగ్గుల పోటీలు

**సూర్య కామారెడ్డి**



జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రహదారి భద్రత పై ముగ్గుల పోటీలు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వన్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారులు సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్ హెూంగార్డు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం కామారెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో PMSBY, PMJJBY వంటి కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు, బ్యాంకింగ్ సేవలు, మరియు సైబర్ మోసాల పై వివరించారు. కార్యాలయం తరఫున ప్రత్యేక శిక్షణ ఇవ్వగా, స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు డి .రాజు, జై .ఆనంద్ రెడ్డి, గ్రామ సంగం సభ్యులు లావణ్య, రాణి, మానవ్వ, సీసీ భాగయ్య, వోఏలు సాయిలు, భాగ్యలక్ష్మి, రజిత పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు దారుల ఫీడ్ బ్యాక్ సేకరణ

**(మొదటి పేజి తరువాయి)**

ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్రంలో అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో క్యూఆర్ కోడ్ వాల్ పోస్టర్ సంబందించిన ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐపిఎస్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధూ శర్మ మాట్లాడుతూ గురువారం రోజున ఆవిష్కరణ జరిగిన పోస్టర్ నందు QR కోడ్ ను స్కాన్ చేసి లింక్ (https://qr.me-qr.com/aZMTxHDm)లి ఓపెన్ చేసి అందులో తెలుపబడిన విధంగా 1)ఫిర్యాదులు, 2) ఎఫ్.ఐ.ఆర్ 3)ఈ-చలాన్ (ట్రాఫిక్ ఉల్లాంఘనలు )4) పాస్ పోర్ట్ ధ్రువీకరణ 5) ఇతర అంశాల పై ప్రజలు పోలీసు సేవల పట్ల తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. ఈ క్యూఆర్ కోడ్ ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ లలో ప్రజలకు సులభంగా కనిపించే విధంగా రిసెప్షన్ సెంటర్, స్టేషన్ హౌస్ అధికారి రూమ్ నందు, ప్రజలు వేచి ఉండే గది నందు, బయటి ప్రవేశ ద్వారం వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజల వారి వారి అభిప్రాయాలు తెలియజేయాలి అని జిల్లా ఎస్పీ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య రెడ్డి ఐపీఎస్, ఏఎస్పీ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు, సిఐ జార్జ్,సిబ్బంది పాల్గొన్నారు.

# కలకలం రేపిన నవజాత శిశువు మృతదేహం

**(మొదటి పేజి తరువాయి)**

శిశువు మృతదేహాన్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. నవజాత శిశువుని కాలనీలో పూడ్చి పెట్టి ఉండడంతోనే, ఎవరో ఒక మహిళ కాన్పు చేసి సమయంలో శిశువు మృతి చెందిందా లేదా శిశువుని తొలగించుకోవాలని హత్య చేశారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుక్కలు చూసి గ్రామంలో నవజాతి శిశువు పై పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతన్నాయి. దీనిపై విచారణ చేపట్టెందుకై స్థానిక పంచాయతీ కార్యదర్శి రాణి తెలిపిన మేరకు మగజాతి శిశువును జన్మనిచ్చి బయట పడేశారని ఫిర్యాదులో పేర్కొనగా మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సాయన్న పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజి తరువాయి)**

మేరకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. నిజామాబాద్ నగర సమీపంలోని సారంగపూర్ వద్ద ఈ నెల 19, 20, 21 తేదీలలో జరిగే ఇజ్తెమాకు నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 30 వేల పైచిలుకు మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీటి వసతి, శానిటేషన్ వంటి సదుపాయాలు కల్పించాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ రెడ్డి కి సూచించారు. అనంతరం మైనారిటీ వర్గాల వారి నుంచి కమిషన్ చైర్మన్ విజ్ఞాపనలు స్వీకరించారు. సమావేశంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

## - ఎఎస్పీ చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి**



రోడ్డు భద్ర ప్రమాణాలు పాటించకుండా ప్రజలు ప్రమా దాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని కామారెడ్డి సబ్ డివిజన్ ASP చైతన్య రెడ్డి అన్నారు. నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భవిత పాఠశాలలో" తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్" (TITA ) ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సబ్ డివిజన్ ఏఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐటీ అసోసియేషన్ సెక్రెటరీ చెల్లపురం శ్రీకాంత్ని సబ్ డివిజన్ ASP అభినం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించి వాహనాల నడపాలని అందరూ లైసెన్స్ కలిగి ఉండాలని డ్రైవింగ్ లో ఉన్న చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారి నుండి తప్పించుకొని ముందుకు వెళ్లాలన్నారు. TITA జిల్లా సెక్రెటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలను ఇచ్చే ముందుఆలోచిం చాలని,డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ కృష్ణ తేజ, ఇర్షాద్ ఆలీ,శంకర్,పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ రావు, ఉపాధ్యాయులు స్రవంతి,శ్రావణ లక్ష్మి,మౌనిక,కిరణ్, కోటేశ్వరరావు, టీటో, అజయ్,నవీన్, సతీష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ,నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలుస్తా

## - ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు కి కృషి

## - కామారెడ్డి ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి**



ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డివెల్లడించారు.. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొని.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిభారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 300 మంది పట్టభద్రులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను. ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాను. వారి బాధలు విన్నాను. వారి సమస్యలు అర్థం చేసుకునాన్నను. వారికి అండగా నిలిచాను. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశానని వెల్లడించారు.. తాను గత 4నెలల నుండి ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందని . ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవెట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందని అన్నారు...ఈ సందర్భంగా అనేక సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు... విద్యావంతుడైన తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ గా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నానని ఎందుకంటే గత 34 సం.ఎల నుండి మీ అందరిలో ఒక్కడిగాఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నాను. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టుస్పష్టం చేశారు .. చదువుకున్న ప్రతి– ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించడం జరిగిందని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ పట్టబద్రులకు ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు..యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.. .తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు...తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు..గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు... విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని.. ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల




యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.... ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డి.ఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.


## కబురస్థాన్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గల పట్టణంలోని 4వ, వార్డులో కబురస్థాన్ లోని పిచ్చి మొక్కల సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ గడ్డంఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి పిచ్చి మొక్కలను మున్సిపల్ అధికారులతో వెళ్లి దగ్గరుండి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వార్డు కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, చాట్ల వంశీ,తయాబ సుల్తానా సలీం, ఇమ్రాన్ లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సూర్య మాక్లూర్**

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు.మండలంలోని చిక్లీ గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన నక్క సురేశ్,చెక్క సవిత,నీరడి రాజుభాయి, తల్వేద లక్ష్మి,దూడ రాజేశ్వర్ లకు పంపిణీ చేయడం జరిగింది.లబ్ధిదారులు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డికీ కృతజ్ఞతలు తెలి పారు.అనంతరం భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం 12 వేలు ప్రకటించ డంపై హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,వినయ్ కుమార్ రెడ్డి ల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,విండో చైర్మెన్ అశోక్, మాజీ చైర్మెన్ దయాకర్ రావు,విండో వైస్ చైర్మన్ గుండారం శేఖర్,ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ నాయకులు భరత్,విఠల్,డాక్టర్

## నాగన్న మెట్ల బావి కట్టడం అద్భుతం

### -జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ నాగన్న మెట్ల బావి అద్భుత కట్టడమని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద అన్నారు.ఆయన గురువారం మండల కేంద్రంలోని నాగన్న మెట్లబావి అందాలను లింగంపేట్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చొరవతీసుకొని ఇన్ఫోసిస్ సంస్థతో మెట్ల బావిని ఆధునికరించడం సంతోషకరమన్నారు.రాళ్లు డంగు సున్నంతో నిర్మించిన అద్భుత అందమైన కట్టడం నాగన్న మెట్ల బావి అని పేర్కొన్నారు.ఆనాటి పాలకులు రాజా వెంకట నరసింహారెడ్డి ప్రజల అవసరాలు తీర్చడానికి లింగంపేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఐదంతస్తుల మెట్ల బావిని నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి తొలి మైనార్టీ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆమె బాలికల విద్యకై విశేష కృషిచేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు. పాఠశాలను తనిఖీ చేసి పలు రికార్డు పరిశీలించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ కిరణ్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ వెంకట రాములు,పాఠశాల సమన్వయకర్త రాంగోపాల్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందజేసిన ఎస్సై

**సూర్య బిక్కనూర్**





మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి ప్రభు కిరణ్ అనే వ్యక్తి గత సంవత్సరం నవంబర్ 19వ తేదీన తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ విధానం ద్వారా పోలీసులు సెల్ ఫోన్ ను రికవరీ చేసి గురువారం బాధితుడు ప్రభు కిరణ్‌కు ఎస్ఐ ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా పోయినా సెల్ ఫోనును రికవరీ చేసి అందజేసినందుకు ఎస్సై కి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

### కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## బీజేపీ ఎంపీ రమేష్ బిదురి దిష్టి బొమ్మ దహనం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలో ఇందిరమ్మ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నియోజ కవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భూదురి చిత్రపటాన్ని దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ "దేశానికి స్వాతంత్ర్యం తేవడం లో కీలక పాత్ర పోషించిన కుటుంబం నుండి మొదటి సారిగా ఎంపీ అయిన ప్రియాంక పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు, బీజేపీ ఎంపీని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. బిజెపి నాయకులు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ప్రదర్శిస్తారు రమేష్ వ్యాఖ్యలే దానికి నిదర్శనం అని పేర్కొనడం జరిగింది. రమేష్‌పై చర్యలు తీసుకొని ఎడల బిజెపి నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని చెప్పి యువజన కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి .కామారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గం అధ్యక్షులు శ్రీనివాస్,మన్సూర్ నాయకులు యోగేష్,అజ్మత్,అజీమ్,అబ్బు, బాలు, వెంకటేష్,మహేష్,అనిల్,హనుమంత్,శ్రీనివాస్,సతీష పాల్గొన్నారు.

## చైనా మాంజా వాడకం నిషేదం

**సూర్య ఎల్లారెడ్డి**



రాబోయే సంక్రాంతి సందర్భంగా చిన్నపిల్లలు,పెద్దలు సరద కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్,సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని ఎస్సై బోజ్జా మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి మండలములో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,ఎవ్వరైయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన,అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి, ప్రజలకు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని చైనా మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100 కి గాని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## ఇంటి పనులు 100% వసూలు చేయాలి

**సూర్య రెంజల్**



గ్రామాలలోని ఇంటి పనులను 100% వసూలు చేయాలని మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనకి చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటి యొక్క పనులను తప్పనిసరిగా వసూలు చేసి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించేందుకై 100% నమోదు చేయాలని సూచించారు. గ్రామంలోని పలు సమస్యల పరిష్కారం చేసేందుకై కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రాణి, సిబ్బంది ఉన్నారు.

## నాగిరెడ్డిపేటలో సంక్రాంతి పండగకు క్రికెట్ టోర్నమెంట్

**సూర్య నాగిరెడ్డి పేట్**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నేతృత్వంలో నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మండలంలోని అన్ని గ్రామాల క్రికెట్ క్రీడాకారులు పాల్గొనవచ్చని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు శుక్రవారం 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వెయ్యి రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి తమ క్రికెట్ జట్టు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేత జట్లకు మొదటి నగదు బహుమతి 7 వేల 777 రూపాయలు, రెండవ నగదు బహుమతి 5 వేల 555 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు తమ వివరాలను తెలియపరచడానికి9912150547 ( ఇమామ్),9959181006 (దత్తు),9398984307 (మల్లేష్),8008390089 (అసిఫ్),63031 87210 (సాల్మన్),8179323464 (సమీర్),8639311560 (మైను) లను సంప్రదించాలని 'కోరారు.

## సైబర్ సెక్యూరిటీ అంబాసెడర్" కార్యక్రమం ద్వారా

# స్కూల్ విద్యార్థులను చైతన్యం చేయాలి

### - అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్., ఆదేశాను సారంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు కార్యాలయంలోని కాన్ఫెరెన్స్ హాల్లో సైబర్ సెక్యూరిటీ అంబా సెడర్ లోభాగంగా "స్కూల్ విద్యార్థులను " చైతన్యం చేయడం కోసం అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) జి. బస్వారెడ్డి పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై.వెంకటేశ్వర రావు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) మాట్లాడుతూ సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరిగి పోయిందని, సైబర్ నేరాలకు చెక్ పెట్టడం, ప్రజలందరికి సమర్థవంతంగా సేవలందించడం లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని, సాంకేతిక పద్ధతులకు తగ్గట్టుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్నా నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ల యొక్క అవశ్యకత చాలా ఉన్నదని, ఇందు కోసమే పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి సైబర్ క్రైమ్ నేరాలకు




ఎవ్వరు ఆకర్షితులు కాకూడదని. ఎవ్వరైనా సైబర్ నేరాల ఉచ్చులో పడ్డట్లయితే వారు 1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయ వచ్చని (లేదా) డయల్ 100 కు ఫోన్ చేయాలని (లేదా) సంబంధిత పోలీస్ స్టేషన్ ను సంప్రదించా లని (లేదా) www.cybercrime.gov.in లాగిన్ అయి రిపోర్టు చేయగలరు. ప్రధానంగా భాదితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదుచేస్తే వాటిని తక్షణం నిలిపివేసి సంబంధిత వారి యొక్క ఖాతా ను ఫ్రీజు చేసే విధంగా చూడవచ్చని, సైబర్ నేరాల కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నేరస్థులను గుర్తించడం జరుగుతుందని, వారికి శిక్షపడేలా చేయడం తద్వారా భాధితులకు న్యాయం చేయడం జరుగుతుంది. ప్రస్తుత సమాజంలో విధ్యార్థులు ఏ మోసాలలో చిక్కకుండా వాటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇందుకోసం" సైబర్ క్రైమ్ " మోసాలు బారిన పడకుండా తీసుకోవలసిన అన్నిరకాల జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. ఇట్టి వివరాలను విధ్యార్థులు తమ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసులు పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం "ప్రశంసా పత్రములు" అందజేశారు.ఈ కార్యాక్రమంలో లిప్రొబెషనరి ,ఐ.పి.యస్., సాయికిరణ్ పత్తిపాక, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై.వెంకటేశ్వర రావు, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీ ముఖీద్ పాషాలి. సైబర్ క్రైమ్ సిబ్బంది, స్కూల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలోని కోస్లి శివారులో చెట్టుకు ఉరి వేసుకుని రాంజీ లక్ష్మణ్ (43) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ గురువారం తెలిపారు. ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోస్లి గ్రామానికి చెందిన రాంజీ లక్ష్మణ్ గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగోలేక చికిత్స పొందుతున్నాడని, నూతనంగా ఇల్లు నిర్మాణం జరగడంతో అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతుండేవాడని అప్పుడప్పుడు కుటుంబ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసేవాడని అన్నారు. అప్పుల బాధ, మనసిక స్థితి బాగోలేక గురువారం ఉదయం తన వ్యవసాయ భూమిలోని వేపచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడని తెలిపారు. భార్య ప్రేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు వినయ్ కుమార్ తెలిపారు.

## మకర జ్యోతి దర్శనానికి బయలుదేరిన అయ్యప్పా స్వాములు

**సూర్య ,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు గురువారం శబరిమల అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనానికి బయలు దేరారు.స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో గురు స్వామి చంద్రమౌళి,సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం 8 మంది స్వాములకు ఇరుముడి కట్టారు.అయ్యప్పా స్వామికి అత్యంత పవిత్రంగా భావించే ముద్ర టెంకాయలు కొట్టారు.కుటుంబ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప దీక్ష మాల స్వాములు 41 రోజులు దీక్షలు చేసి ఇరుముడిని నెత్తిన పెట్టుకుని శరణు ఘోషలు చెప్పు కుంటూ పాదయాత్రగా జంబి హనుమాన్ ఆలయం వరకు వెళ్లారు.యాత్రలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా శబరిమలై జ్యోతి దర్శనం జరిగేలా చూడాలని స్వామిని వేడుకుని యాత్రకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు అరుణ్,నవీన్, గౌతమ్ కుమార్, సంతోష్ గౌడ్,రజినీకాంత్,గంట స్వామి,నవీన్ గౌడ్, కన్నె స్వామి సందీప్,స్వాములు భక్తులు రావిగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

**- ఆర్డీవో మన్నె ప్రభాకర్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని సోమార్ పెట్ బైపాస్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను గురువారం ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభా కర్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డిఓ మన్య ప్రభాకర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేతుల మీదుగా త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు ఆయనతోపాటు తాసిల్దార్ మహేందర్ కుమార్ కౌన్సిలర్లు నీలకంఠం, అల్లం శ్రీనివాస్, నాయకులు నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్, పోచయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సంక్రాతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో కళాశాల కు చెందిన స్టూడెంట్స్ పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింభించేలా రంగు రంగుల ముగ్గులు వేయడం జరిగింది. స్టూడెంట్స్ వేసిన ముగ్గులను ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, వైస్ ప్రిన్సిపాల్ సుమలత, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పడిగెల సుదర్శన్ పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బీకామ్ మొదటి సంవత్సరం స్టూడెంట్స్ శృతి, ప్రణిత సెకండ్ ప్రైజ్ బీకామ్ సెకండ్ ఇయర్ స్టూడెంట్ అనూష, సరిత గెలుపొందారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. వివిధ రకాల పిండి వంటలు చేసిన స్టూడెంట్స్ ప్రదర్శన కు ఉంచారు. ఫుడ్ ఫెస్టివల్ లో విజేతలు గా చైత్రిక బీకామ్, సెకండ్ ప్రైజ్ విన్నర్ గా అర్చన గెలుపొందారు. విజేతలను డాక్టర్ సుమలత, లావణ్య, అపర్ణ లు ఎంపిక చేశారు.

## ఫ్రీ హెల్త్ చెక్ అప్

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఆద్వర్యంలో కస్టమర్స్ డే జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎల్.కే హాస్పిటల్ డాక్టర్ ఎం.అశోక్ ఆద్వర్యంలో ఫ్రీ గా హెల్త్, షుగర్ ,బి టెస్టు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ డి . ఆర్ ఎచ్ .శ్రీ రోషన్ సవాయి, నిజామాబాద్ ఎస్ ఓ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.ప్రతి ఏడాది జనవరి 9 కస్టమర్స్ డే జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ల్యాబ్ టెక్నీషియన్ రాజు,ముఖేష్,భూషణ్,పెట్రోల్ బంక్ స్టాఫ్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగింత

**సూర్య, భీమ్‌గల్**



వివిధ కారణాల ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గురువారం అప్పగించారు. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్స్ ను పోగొట్టుకున్న వారు పోలీసులకు పిర్యాదు చేశారు. నూతనంగా వచ్చిన సాంకేతిక విధానం సీఈఐఆర్ ద్వారా పోయిన ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. స్వాధీనం చేసుకున్న ఫోన్ల ను బాధితులు ఇద్దరికి ఎస్సై అందించారు. పోయిన ఫోన్ లు తిరిగి అందుకున్న వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా భారత తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలైన ఫాతిమా షేఖ్ జయంతి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేఖ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ , ఉపాధ్యాయులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఫాతిమా షేఖ్ జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ సి బాలరాజ్, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, మాంజూర్ ఖాన్, ఖాజా,నాగరాజు, సామల దత్తాత్రేయ, నవీన్ కుమార్, శివ ప్రసాద్, ఫర్హాన , రిజ్వన, శ్రీదేవి, అనురాధ, జ్యోతి,నాగరాజు, సంతోష్, బాలమనీ,సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్,పోషకాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య రెంజల్**



అయోడిన్,పోషకాల పదార్థాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులకు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోడిన్ మరియు పోషక ఆహార పదార్థాలపై ప్రతి ఒక్కరు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇటీవల కాలంలో అయోడిన్ మరియు పోషకాహార పదార్థాల అవగాహన లేక అనారోగ్యాల బారిన పాఠం జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, సంస్థ నిర్వాహకులు పోచయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## గాంధీభవన్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

**సూర్య బిక్కనూర్**



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,రాష్ట్ర స్థాయి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన కార్యవర్గ సభ్యుడు మద్ది చంద్రకాంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులోని గాంధీభవన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకర ,రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్ లు ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజీవ్ గాంధీ సంఘటన రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్వీనర్లు ,జోనల్ కోఆర్డినేటర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గిరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

### -మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని అల్మాజిపూర్ గ్రామానికి చెందిన నీరు పేద ఐన సాతెల్లి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గురువారం సాతెల్లి కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించారు. రేకుల షెడ్డులో ఉంటున్న నిరుపేద కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన మహేశ్వరం చంద్రకళ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ వారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉష గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావ్,అల్మాజిపూర్ సర్పంచ్ మాధవి దత్తు, అల్మాజిపూర్ పూర్ గ్రామస్తులు కోర్న సాయిలు,హన్మంతు, చిరంజీవి, పెంటయ్య, పాశం భూమా రెడ్డి, తుమ్మ బాలకిష్టయ్య, కోర్న లాక్షినారాయణ ఉన్నారు.

# ఎన్సిఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించి నడిపించండి

## - రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి చేరుకు రైతుల వినతి

**సూర్య ఇందూరు 22:**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం NCSF సారంగాపూర్ చెక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఈ ప్రాంత రైతులకు మాట ఇచ్చింది. నాలుగు శాసనసభ నియోజకవర్గంలోని 70 గ్రామాల ప్రాంత రైతులుచెరుకు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం వెంటనే చెక్కెర ఫ్యాక్టరిని తెరిపించి దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, చెరుకు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కోదండ రెడ్డి తో ఆకుల పాపయ్య మాట్లాడుతూ చెరుకు పంట ఈ ప్రాంత రైతులకు అలవాటు ఉందని పంట మార్పిడిలో భాగంగా పూర్తిగ వరి మీదనే ఆధారపడకుండా ఆరుతడి పంటల వైపు వెళ్లేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం ముందు ఇచ్చిన మాట



ప్రకారం వెంటనే తెరిపిస్తే మూడు వేల ఎకరాల్లో రైతులు చెరుకు పండించేందుకు సిద్ధంగా ఉన్నారని పాపయ్య అన్నారు. ప్రభుత్వం చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు వేసిన సబ్ కమిటీ ఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని ఆ సబ్ కమిటీ చైర్మన్ దుద్దిర్ల శ్రీధర్ బాబు ఫ్యాక్టరీ తెరిపిస్తామని ఈ ప్రాంత రైతులకు హామీ కూడా ఇచ్చి ఉన్నారని వారు గుర్తు చేశారు. వరి కన్నా చెరుకులో అదనపు గిట్టుబాటు కలుగుతుందని వారు అన్నారు. దేశంలో బెల్లానికి మంచి డిమాండ్ ఉన్నందున ఈ ఫ్యాక్టరీని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని బెల్లం పై 18 శాతం జీఎస్టీ కూడా ఉండన్నందున రైతుకు మంచి లాభం జరుగుతుందని పాపయ్య అన్నారు.సారంగాపూర్ గ్రామంలో పశుగణాభివృద్ధి శాఖకు 30 ఎకరాల భూమి ఉందని ఇక్కడ కృత్రిమ సీమన్ మేలైన దున్నల ద్వారా ఉత్పత్తి చేస్తున్నారని లక్షలది పాడి పశువులు గొర్రె మేకలు ఉన్నాయని వారు అన్నారు. ఈ ప్రాంత భూమిని గత పాలకులు వివిధ శాఖల పేరున కొట్టేయాలని చూస్తే ఈ ప్రాంత రైతులు హైకోర్టుకు వెళ్లే అడ్డుకున్నారని వారు అన్నారు. ఈ సంస్థకు ఉన్న భూమిని అన్యాక్రతం కాకుండా కాపాడి ఈ జిల్లా పశుగణ అభివృద్ధికి, జిల్లా అభివృద్ధి కొరకు వెటర్నరీ కళాశాల ఏర్పాటు చేయాలని వారు అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు పృధ్వీరాజ్ AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య రైతు నాయకులు కొట్టే గంగాధర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులందరికీ 4016 జీవన భృతి ఇవ్వకుంటే,, నిజామాబాద్ నుండి హైదరాబాద్ వరకు వేలాదిమందితో పాదయాత్ర చేస్తాం...

**సూర్య ఇందూరు**

తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మంది బీడీ కార్మికులకు 4016 రూపాయల జీవన భృతి చెల్లించాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,రాష్ట్ర,అధ్యక్షులు,ఎస్.సిద్ది రాములు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ,తిలక్ గార్డెన్ రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి వేలది మంది బీడీ కార్మకులతో భారీ ర్యాలి,పాత కలెక్టర్ వరకు ,అనంతరం, నిజామాబాద్,కలెక్టర్ కి,ప్రతి నిదుల తో వెల్లి వినతి పత్రం దాఖాస్తు,పారాలు, AO, PD,కి ఇవ్వదం జరిగింది,ధర్నా చౌక్ లో జరిగిన బీడీ జీవన భృతి ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2014లో అప్పటి (టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో బాల్కొండ ఎన్నికల సభలో బీడి కార్మికులకు అందరికి పెన్షన్ ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అదికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం కేవలం 3 లక్షల మందికి



2016 ఇచ్చి మిగిలిన 7 లక్షల మందికి ఇవ్వకుండా ఎగ్గొట్టిందినిదండి వెంకట్, ఎస్. సిద్ది రాములు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 4016 ఇస్తామని వాగ్దానం చేసింది కాబట్టి చేసిన వాగ్దానం అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నికరంగా 8 నెలలు మాత్రమే పాలన సాగిసించినందున ఇప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన రాజకీయ పోరాటం చేయడం లేదన్నారు.తక్షణమే బీడీ కార్మికుల జీవన భృతి పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటన చేయకపోతే తెలంగాణ అన్ని జిల్లాల నుండి వేలాదిమంది బీడీ కార్మికులతో పాదయాత్రలతో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతకు ముందు తిలక్ గార్డెన్ రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ప్రదర్శనగా రైల్వే స్టేషన్ మీదుగా ధర్నా చౌక్ వరకు చేరుకోని అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత రాష్ట్ర నాయకులు ఎం. అజయ్, ఎస్.డి. మహిమూద్, ఎస్.డి. సయ్యద్, చాట్ల పోశవ్వ, అరుణ, బిఎల్ టీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, సిరిసిల్ల నాయకులు, అజయ్, సిద్దిపేట, జిల్లా అధ్యక్షులు, శ్రీ హరి,కామారెడ్డి జిల్లా నాయకులు, కుమ్మరి రవి,నిజామాబాదు జిల్లా నాయకులు, బి,జగదీష్, సైయ్యద్, సూజాత, రేణుకా,తెలంగాణ బహుజన టేకేదార్ యూని యన్, నాయకులు, ఏ,శ్రీ నివాస్,మరుతి, ప్రభా కర్, సుదర్శన్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానసిక ఆరోగ్య అవగాహనపై ఒకరోజు కార్యశాల

**సూర్య కామారెడ్డి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని గురువారం రోజున సోషల్ వర్క్ శాఖ మరియు పద్మపాని సొసైటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్సీ కామారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో 'మానసిక ఆరోగ్య అవగాహన 'పై ఒక రోజు కార్యశాల నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యానికి గురైతే పైకి కనిపిస్తుంది కానీ మానసిక ఆరోగ్యం పైకి కనిపించదు దీన్ని గుర్తించకుండా వదిలేస్తే కుంగుబాటుకు గురయ్యే ప్రమాదం ఉందని నిరాశ, నిస్పృహల్లో కోరుకుపోవచ్చని మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే విద్యార్థులు సమయపాలన, ఇంటి పనుల్లో సాయం, సంగీతం, నాట్యం చిత్రలేఖనం, పుస్తక పఠనం వంటి అభిరుచులు తోపాటు ప్రతిరోజు వ్యాయా




మాలు చేయాలన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూడటం మానుకోవాలని అన్ని జన్మలలో మానవజన్మ ఉత్తమమైనదని దీన్ని పరిపూర్ణంగా జీవించాలని అకారణంగా అఘాయిత్యాలకు, ఆత్మహత్యలకు తావివ్వరాదని సూచించారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు తమ చుట్టూ ఉన్న వారిలో కనిపించే మానసిక సమస్యలను పెద్దగా పట్టించుకోరని,వాటిని జబ్బుగా పరిగణించరని అవగాహన లోపం అందుకు కారణమని , మానసిక ఆరోగ్యం లేకుంటే శారీరక ఆరోగ్యం కష్టమేమని తెలిపారు.రిసోర్స్ పర్సన్ గా హాజరైన అరుణిమ 'మానసిక ఆరోగ్య అవగాహన' పై కులం కుశంగా సోదాహరణంగా వివరణాత్మక ఉపన్యాసాన్నిచ్చారు. ఎవరైనా మానసిక సమస్యలతో బాధపడేవారు 1800 120 820 050 హెల్ప్ లైన్ నెంబర్ కి చేసి వివరించవచ్చని తెలిపారు.అనంతరం రిసోర్స్ పర్సన్ గా హాజరైన అరుణిమ ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వప్రసాద్, పరీక్షల నియంత్రణ అదనపు అధికారి రాములు, సోషల్ వర్క్ శాఖధిపతి డాక్టర్ జి. శ్రీనివాసరావు, అరుణిమ, అధ్యాపకులు డాక్టర్ రమేష్, డాక్టర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన డాక్టర్ రవీంద్ర మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



కంటి పరీక్షల అవశ్యకతను గుర్తించాలని నేత్ర వైద్య సహాయక అధికారి డాక్టర్ హరికిషన్ రావు అన్నారు గురువారం ఎల్లారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో జిల్లా అందత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ రవీంద్ర మోహన్ పర్యవేక్షించారు ఈ కంటి వైద్య శిబిరానికి 54 మంది కంటి పరీక్షలు నిర్వహించుకున్నారనీ అందులో 9 మందికి మోతి బిందు ఉన్నట్లు గుర్తించి వారికి లయన్స్ క్లబ్ బాన్సువాడ ఆసుపత్రికి తరలించామని తెలిపారు 22 మంది వ్యక్తులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి వారికి అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు మిగతా ఇద్దరికీ కంటి పరీక్షలు చేయగా తెల్లపువ్వు ఉన్నట్లు గుర్తించి హైదరాబాదులోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి తరలించామని తెలియజేశారు ఈ శిబిరానికి డాక్టర్ రవీంద్ర మోహన్ పర్యవేక్షించారు ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఇలా కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని చూపు మందగించకుండా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు ఈ శిబిరంలో నేత్ర వైద్య సహాయక అధికారి డాక్టర్ హరికిషన్ రావు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో స్థానిక సిద్ధి రామేశ్వర ఆలయ వెనుకాల తెలంగాణ ఇంధన పునరుద్ధరణ వనరులపథకంలో భాగంగా ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్ స్థలాన్ని గురువారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సోలార్ ప్లాంట్ కు స్థలం అనుకూ లంగా ఉన్న ప్లాంట్ ఏర్పాటుకు స్థలం సరిపోదని నిర్ణయించారు. స్థల పరిశీలన కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సురేందర్, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి పద్మ శ్రీధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్,ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ అధికారులు ఉన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య రెంజల్**



విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని తహసిల్దార్ శ్రవణ్ కుమార్ సూచించారు. రెంజల్ మండలంలోని దుపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ తనిఖీ చేశారు. తరగతులలో విద్యార్థులకు విద్యను అందిస్తున్న విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. బియ్యాన్ని, సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాకురాలకు సూచించారు.విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయరాలు వెంకటలక్ష్మి ,మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థి సాయి చరణ్ ప్రతిభ

**సూర్య కామారెడ్డి**



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థి జి సాయి చరణ్ గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్ మార్గదర్శనంలో మూలకాల ఆవర్తన పట్టికలోని 118 మూలకాలను మొదటినుంచి చివరి మూలకం వరకు, చివరి మూలకం నుంచి మొదటి మూలకం వరకు చెప్పాడు. కేవలం రెండు నిమిషాల్లోనే యొక్క మూలకాల పఠనం పూర్తి చేసి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సందర్భంగా శాలువాతో విద్యార్థి ని, గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్‌నిప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పలువురు అభినందించారు.

## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ డే కార్యక్రమం

**సూర్య రాజంపేట**




రాజంపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ డే కార్యక్రమం నిర్వహించామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డా. విజయ మహాలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, సుఖ ప్రసవాలు జరిగేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించామని చెప్పారు. గర్భిణులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ కార్యక్రమం ద్వారా తల్లులు మరియు శిశువుల ఆరోగ్యం మెరుగవుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు..

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి

### -టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్

**సూర్య, లింగంపేట్**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ అన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం ఆయన గురువారం మండలంలోని భవానిపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యదర్శులు, కోఆర్డినేషన్ కమిటీ మెంబర్స్,ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ నాయకులు,గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు